# అవకాశం ఉన్న ప్రాంతాల గుర్తింపు ద్వార స్థిరమైన అభివృద్ధి

హైదరాబాద్ జూన్ 20:ప్రతి పట్టణ అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించినపుడే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఎఫ్ ఐ ఏబి సి ఐ వరల్డ్ ప్రెసిడెంట్ ఫారూక్ మహమ్మద్ అన్నారు.భారత్ లో రియలెస్టేట్ చట్టం వస్తున్న నేపధ్యంలో ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు.ప్రతి పట్టణం సమస్యలతో పాటు దాని గొప్పదనాన్ని కలిగి ఉంటుందని అన్నారు.నగర సంపదను గణించేటప్పుడు వీటన్నిటిని పరిగణలోకి తీసుకున్నప్పుడే ఆయా పట్టణాల ప్రస్తుత పరిస్థితి తెలుస్తుందన్నారు. తత్ ద్వారా పట్టన అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడానికి వీలు కలుగుతుందన్నారు.

దీనితో సమగ్రమైన అభివృద్ధికి దోహదమవుతున్దన్నారు. అదే మాదిరిగా రియలెస్టేట్ రెగ్యులేటరీ యాక్ట్ ,ఇతర విధానాల మార్పు,పారదర్శకత ను పెంపొందించుకోవచ్చునన్నారు.అంతే కాకుండా ఎఫ్ ఐ ఏబి సి ఐ రియలెస్టేట్ చట్టానికి అనుగుణంగా అడుగులు వేయవచ్చునన్నారు.ఇది పెట్టుబడులకు అనుగుణంగా ఉండటమేకాకుండా రియల్టర్లు తమ వ్యాపారాన్ని కొనసాగిన్చుకోడానికి నికి ఉపయోగ పడుతుందన్నారు.

దీనితో డవలపర్స్ తమ కస్టమర్స్ ఇబ్బంది పడకుండా చూసేందుకు దోహదపడుతుందన్నారు.ప్రపంచంలో భారత్ లో రియలేస్టేట్ రంగాననికి మంచి స్థితి ఉందన్నారు.దీనివల్ల ప్రపంచ స్థాయ్ ఇన్వెస్టర్స్ ఇండియా రియలేస్టాటే మార్కెట్టున్న ఆకర్షితులవుతున్నారన్నారు.